## లక్ష్మీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 19 :** జీవీఎంసీ 91వ వార్డు, లక్ష్మీనగర్, ఈ బ్లాక్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 94 మందికి విద్యార్థులకు ఎస్. కోట మండలం, తాటిపూడి రిజర్వాయర్ దగ్గర ఉన్న సత్యసాయి అమృతం వారు ఆర్థిక సౌజన్యంతో ఒక్కొక్క విద్యార్థికి రెండు సింగిల్ రూల్ నోట్ పుస్తకాలు, రెండు వైట్ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. సత్యసాయి అమృతం వారు ఈ పుస్తకాలను విద్యార్థులకు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.ప్రభాకరరావు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెట్ట మోహనరావు, చాముండేశ్వరి, వసంతలక్ష్మి, జయలక్ష్మి పాల్గొన్నారు.


# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పైలా శ్రీనివాసురావు .



### అనకాపల్లి పార్లమెంటు వైసిపి పరిశీలకులుగా అదనపు బాధ్యతలు.

### హర్షం వ్యక్తం చేసిన పైల అభిమానులు.

పరవాడ ( పెన్ పవర్) జూలై 19: పరవాడ మాజీ ఎమ్మెల్యే కీ"శే"పైల అప్పలనాయుడు తనయుడు వైసిపి సెంట్రల్ కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న పైల శ్రీనివాసరావును వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ శనివారం వైసిపి కేంద్ర కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. శ్రీనివాసురావును వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడమే కాకుండా అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలికలుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో పైలా అభిమానులు, కుటుంబ సభ్యులు, మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన బాధ్యతను శిరసా వహిస్తూ, పార్టీలోని నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకి పదవి కట్టబెట్టిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

### నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా

## కలిసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జులై 19 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఆర్కే బీచ్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన తల సేమియా రన్ 2కె, 3కె, 5కె కార్యక్రమానికి విశాఖ పట్నం విచ్చేసిన సందర్భంగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆమెను కరణం మల్లేశ్వరి తో కలిసి శనివారం మర్యాదపూర్వకం గా కలిశారు.

## స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అభివృద్ధికి సహకరిద్దాం.




- విశాఖ నగరంలో ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం .
- విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 19.** :విశాఖ నగరంలో ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలకాలనే నేపథ్యంతో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొని,విశాఖ నగరం నుండి ప్లాస్టిక్ వస్తువులను పారద్రోలి, ప్లాస్టిక్ కాలుష్యా నికి ముగింపు పలకాలని ,పర్యావరణహితమైన ప్రత్యామ్నాయ వస్తువులనే వినియోగిస్తూ విశా ఖ నగర పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయ న 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణ మూర్తి, ఎస్.ఎస్. వర్మలతో కలిసి జోన్ -2, ఎండాడ జంక్షన్ వద్ద ఆర్ఆర్ఆర్ సెంటర్ లో జీవీఎంసీ ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3 వ శనివారం ఒక అవగాహన కార్యక్రమం నేపథ్యంతో రాష్ట్రమంతటా స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిది ద్దుతోందని అన్నారు. ఆ దిశగా విశాఖ నగరంలో ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుతూ ఈ నగరం నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువు లను తరిమికొట్టి, పర్యావరణహితమైన ప్రత్యామ్నాయ వస్తువులనే వినియోగించాలనే ఈ నేపద్య కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వామ్యమవ్వాలన్నారు. మనం రోజు వినియోగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు కాలువలలో , గెడ్డలలో చేరి వర్షాలు సమయంలో పొంగిపొర్లి వ్యాధులకు కారణమ వుతున్నాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి గెడ్డలలో ప్లాస్టిక్ వ్యర్థాలను నిత్యం వెలికి తీస్తున్నారన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో చేరడం వలన ఆహారంగా తింటున్న చేపలను మనం విని యోగించడం వలన క్యాన్సర్ వ్యాధులకు గురవుతూ ప్రాణాలకు ముప్పు కలిగించుకుంటు న్నామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల కు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులైన పేపర్, వస్త్ర, నార సంచులు, స్టీలు ,గ్లాసు , పింగాణి గిన్నెలు ,కప్పులు , డబ్బాలు ,వాటర్ బాటిళ్ళు మొదలగు పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని, మన చిన్న అలవాట్లతో ఒక పెద్ద మార్పు నాందికి ప్రజలందరూ అవగాహనతో ప్లాస్టిక్ వినియోగా నికి స్వస్తి పలకాలని , పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ స్వర్ణాంధ్ర అభివృద్ధి దిశగా స్వచ్ఛ విశాఖ కు సహకరించాలని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం 8వ వార్డు కార్పొరేట ర్ లొడగల అప్పారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వలన ఈ భూమికి హాని , నష్టం కలుగుతుందని, ప్రజలు అవగాహనతో విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ దిశగా ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని అందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. అనంతరం అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లా డుతూ 2027 వ సంవత్సరానికి స్వర్ణాంధ్ర సాధనకు అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని, ప్రకృతి, పర్యావరణ సమతు ల్యతతో విశాఖ నగర అభివృద్ధి సాధన లక్ష్యంగా ప్రజలు అవగాహనతో ఈ విశాఖ నగరం నుండి ప్లాస్టిక్ వస్తువులను పారద్రో లి ,ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలకాలన్నారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి బదులుగా విశాఖ నగరంలో ప్రత్యామ్నాయ వస్తువులను జీవీఎంసీ అందుబాటులోకి తీసుకు వచ్చిందని ప్రజలు అందరూ పర్యావరణహితమైన వస్తువు లనే వినియోగించాలని తెలిపారు. అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి హాజరైన వారందరితో కలసి అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ చే "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ "ను చేయించి, "లెట్స్ ఎండ్ ప్లాస్టిక్ పొల్యూషన్ టుగెదర్" అనే సమాచారంతో కూడిన అవగాహన పోస్టర్ ను విడుదల చేశారు. విశాఖ నగరానికి జాతీయ స్థాయిలో సఫాయిమిత్ర సురక్షిత్ శెహర్ ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానం సాధనకు కృషిచేసిన పారిశుద్ధ్య కార్మికుల్లో పలువురు పారిశుద్ధ్య కార్మికులను, పలువురు ఎన్జీవో సంస్థల ప్రతినిధులను ఈ కార్యక్రమంలో సత్కరించి వారిని కలెక్టర్ అభినందించారు. అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో పర్యావరణహితమైన వస్తువులకు సంబంధించిన ఏర్పాటుచేసిన పలు స్టాళ్లను కలెక్టర్ సందర్శించి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో యు సి డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి,జోనల్ కమిషనర్లు ఇప్పి నాయుడు, కె.కనకమహాలక్ష్మి, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్ .కిషోర్ కుమార్, స్వచ్ఛంద సంస్థలు, టిడిపి జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి పౌరుడు పరిశుభ్రతను జీవితంలో

## భాగంగా భావించి దాని కోసం చురుకైన పాత్ర







- విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం
- స్వచ్ఛత బాధ్యతగా భావించాలి
- ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 19 :**ప్రతి పౌరుడు పరిశుభ్రతను జీవితంలో భాగంగా భావించి దాని కోసం చురుకైన పాత్ర పోషించా ల్సిన అవసరం ఉందని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొ న్నారు.మాకవరపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమం స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను నిర్వర్తించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి మండల ప్రాథమిక పాఠశాల వరకు విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, పారిశుధ్య సిబ్బంది తదితరులతో కలిసి స్వచ్ఛత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర మిషన్ విజయవంతం కావాలంటే గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇంట్లోనూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ప్రభుత్వం నియ మించిన క్లాప్ మిత్ర లకు అందించాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిదీ అని చెప్పారు. పరిశుభ్రత ఉండే చోటే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. అలాగే, గ్రామాల్లో ప్రతి రోజూ ప్లాస్టిక్ వస్తువులు వినియోగం చేస్తున్నారని, వీటి వల్ల భూమికి, నీటికి కలుషితం ఏర్పడుతున్నదనీ, వాటిని నిషేధించకపోతే భవిష్యత్తు తరాల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. "ప్లాస్టిక్ లేని గ్రామాల వైపు పయనించాలి. ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులు, నార సంచులు వినియోగించా లి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి నిత్యవసర సరుకు లు పంపిణీ చేశారు. ఉత్తమ పారిశుధ్య కార్మికు లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా, పాఠశాలలో నిర్వహిం చిన డ్రాయింగ్, ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనంలో పాల్గొని, వారికి ఆరోగ్యకర మైన ఆహారంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీఓ వి.వి. రమణ, జిల్లా పరిషత్ సీఈఓ పి. నారాయణ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, ఎంపీడీవోలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎస్హెచ్జీ సభ్యులు, ఉపాధి హామీ వర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.31.03 కోట్ల అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం.



### నగర మేయర్, స్థాయి సంఘం చైర్పర్సన్ పీలా శ్రీనివాసరావు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 19 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదిం పబడ్డాయని నగర్ మేయర్, స్థాయి సంఘం చైర్పర్సన్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. శనివా రం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అందరూ స్థాయి సంఘం సభ్యులతో కలిసి స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. స్థాయి సంఘం చైర్పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 60 ప్రధాన అజెండా అంశాలతో పాటు 33 టేబుల్ అజెండా అంశాలతో కలిపి మొత్తం 93 అంశాల ను పొందుపరచడం జరిగిందని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించి అన్ని అంశాలను ఆమోదించారని తెలిపారు. రెవెన్యూ విభాగం నకు సంబంధించి ఆశీలు వసూలు, అద్దెలు పొడిగింపు తదితర అంశాలను, ప్రజా ఆరోగ్య విభాగమునకు పలు అంశాలను సభ్యులు చర్చించడం జరిగినవని, అలాగే ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగం కు సంబంధించి సుమారు రూ. 31.03 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు స్థాయి సంఘం సభ్యులు ఆమోదించార ని చైర్ పర్సన్ , విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి ఈ ఎన్ వి నరేష్ కుమార్, డిసి(ఆర్) ఎస్.శ్రీనివా సరావు, జోనల్ కమిషనర్లు ఇప్పి నాయుడు, కె.శివ ప్రసాద్, ఎమ్.మల్లయ్య నాయుడు, బి.ఆర్.ఎస్.శేషాద్రి, బి.హేమావతి, కార్యదర్శి బి.వి రమణ, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరా వు, కె.శ్రీనివాసరావు, కృష్ణారావు, సంపత్ కుమార్, కార్యనిర్వహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వహక ఇంజనీర్లు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఏ ఎమ్ ఓ హెచ్ లు, పలువురు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ బిడ్డల స్పెషల్ డీఎస్సీ సాధనకై మహాపోరాటం





● 48 గంటల ధర్నా గిరిజన నిరుద్యోగులు

**చింతపల్లి పెన్ పవర్ జూలై 19:**-ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీల్లో ఐటీడీఏ కార్యాలయం ముందు 48 గంటల పాటు మహాధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ ప్రకటించింది. శనివారం ఈ మహాధర్నాకు సంబంధించిన ప్రకటనను ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ, ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ ఎస్. ధర్మానపడాల్, కో కన్వీనర్లు కూడ రాధాకృష్ణ, వంతల నాగేశ్వరరావు, భాను సిహెచ్ రావు, ఎన్. ప్రవీణ్, డిపి శంకర్, ఎం. విష్ణుమూర్తి, రాజం నాయుడు, పేసా కమిటీ మండల నాయకులు జి. వాసుదేవ్ తదితరులు పాడేరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహా ధర్నాకు జిల్లా నలుమూలల నుండి ఆదివాసీ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ధర్నాకు ప్రధాన కారణం ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులను మినహాయించి, ప్రత్యేక డీఎస్సీ ద్వారానే ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నదే ప్రధాన డిమాండ్ గా పేర్కొన్నారు. దీంతో పాటు, ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో 100 శాతం, ఉద్యోగ నియామకాల చట్టాన్ని అమలు చేయాలని ఆదివాసీ సంఘాలు పట్టుబడుతున్నాయి. ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఏప్రిల్ నెల నుండి దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా ప్రభుత్వం స్పందించి 100 శాతం రిజర్వేషన్ ఇస్తామని ముఖ్యమంత్రి మే 12న ప్రకటించినప్పటికీ, ముఖ్యమంత్రి తన హామీని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని సంఘ నాయకులు విమర్శిస్తున్నారు మెగా డీఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించి, ప్రత్యేక డీఎస్సీ ద్వారానే వాటిని భర్తీ చేయాలన్న ఉద్యమానికి ప్రభుత్వం ఇప్పటికీ స్పందించక పోవడంతో ఈమహాధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ ధర్నాలో ఆదివాసీ నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు అందరూ పాల్గొని తమ హక్కుల సాధనకు మద్దతు తెలపాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

## సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ కి వినతి



**గాజువాక: పెన్ పవర్, జూలై 19**

బి హెచ్ పి వి మైదానం వాకర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు 69 వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను కార్పొరేటర్ కి వివరించారు. తమ అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అనార్ బాబు , సెక్రటరీ భాస్కర్ , ఆర్గనైజర్ ప్రసాద్ , రాము, దుర్గా, రాంబాబు , శశి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు. ప్రజా ప్రతినిధులు.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 19:-.** చింతపల్లిలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు స్వర్ణాంధ్ర స్వేచ్ఛ భారత్ కార్యక్రమంఘనంగాపురస్కరించుకున్నరు. ప్రతి కిరాణా దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ పై అవగాహన తెలియజేస్తూ ప్లాస్టిక్ అమ్మకూడదని పంచాయితీ అధికారులు కూటమి నాయకులు నోటీసులుజారీ చేశారు. అనంతరం చింతపల్లి ఎంపీడీవో కార్యాలయం ప్రాగాణంలో ఆకృతి పరిరక్షణ కాపాడే దశగా మరికొన్ని మొక్కలు ఉడిసి. వాతావరణాన్ని కాపాడే దిశగా కార్యక్రమాన్ని చేపట్టారు. పాల్గొన్న వారు. చింతపల్లి మండల ప్రభుత్వ ఉన్నత అధికారులు. మరియు మండల ఎంపీపీ అనూష దేవి. మండల జెడ్పిటిసి పోతురాజు బాలయ్య. పంచాయతీ సర్పంచ్ దరియా పుష్పలత. కూటమి ప్రభుత్వ నాయకులు మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు గ్రామ సచివాలయం సిబ్బంది ఎనర్జీ ఎస్ వీఆర్పీలు .పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలలో అసమానత్వాన్ని తొలగించటమే పి4 యొక్క ప్రధాన లక్ష్యం

● సర్పంచ్ కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో శనివారం ఉదయం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి ఆధ్వర్యంలో పి4 గ్రామసభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆశయాల మేరకు పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని పేదరికం లేని సమాజ నిర్మాణమే ముఖ్య ఉద్దేశమన్నారు. పేదలను గుర్తించి వారికి ఆర్థికంగా, విద్యా, వైద్య రంగాల్లో సమగ్ర సహాయం అందించాలన్నారు. ఉపాధ్యాయులు ముఖ్యంగా పేద కుటుంబాల విద్యార్థులను దత్తత తీసుకోవాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పరిశ్రమల యజమానులు, కాంట్రాక్టర్లు పేదరిక నిర్మూలనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేసా కమిటీ కార్యదర్శి మాదిరి చంటిబాబు మాట్లాడుతూ, పేదలకు సహాయం చేయటానికి మార్గదర్శకులను గుర్తించి, సంఘీభావంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమరాజు, ఉప సర్పంచ్ చిలకమ్మా, వార్డ్ సభ్యులు కృష్ణ, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పేసా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా మొట్టడం శరబన్న దొర నియామకం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామానికి చెందిన మొట్టడం శరబన్న దొరను చింతపల్లి మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్గా తెలుగుదేశం పార్టీ నియమించింది. ఈ సందర్భంగా శరబన్న దొర మీడియాతో మాట్లాడుతూ, తనను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన టిడిపి అధిష్టానానికి, నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వర్‌కు, మరియు మద్దతు తెలిపిన ఇతర కూటమి నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన ఈ పదవిని అంతఃకరణ శుద్ధితో, ప్రజాసేవ లక్ష్యంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

## బదిలీపై వెళ్తున్న సచివాలయం సిబ్బందికి ఘన సన్మానం





● భావోద్వేగానికి గురైన ప్రజలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో బదిలీపై వెళ్తున్న సచివాలయం ఉద్యోగులకు శనివారం స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, మహిళా పోలీస్ భారతి, ఏఎన్ఎం శాంతి వంటి ఉద్యోగుల సేవలు అనిర్వచనీయమైనవని కొనియాడారు. పంచాయతీ అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వీరి పాత్ర మరువలేనిదని తెలిపారు. పేసా కమిటీ కార్యదర్శి మాదిరి చంటిబాబు మాట్లాడుతూ, బదిలీ అనేది ఉద్యోగ జీవితంలో భాగమే అయినప్పటికీ ప్రజలకు వీరు అందించిన సేవలను స్మరించుకుంటామని, భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. సర్పంచ్ రామకృష్ణ సచివాలయం సిబ్బందిని దుస్సాలువులతో సత్కరించి, మెమెంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఉద్యోగుల సేవలను ప్రశంసిస్తూ మాట్లాడారు. బదిలీపై వెళ్తున్న ఉద్యోగులు కూడా తన అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి, ఎంపీటీసీ కొర్ర భీమారావు, ఉప సర్పంచ్ చిలకమ్మా, వార్డు సభ్యులు కృష్ణారావు, మోహన్ రావు, గ్రామ పెద్దలు నాగరాజు, చిట్టిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, వీఆర్పీ సత్తిబాబు, పంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావర ణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత






● పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అధికారులు బాధ్యత

● భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి,పెన్ పవర్,జూలై 19 :**భీమిలి మండలం తాటితూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో.. ఆనందపురం మండలం బి.పి. కల్లాలలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్రలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావర ణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్ తరాలలో మార్పు వస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై తాటి తూరు హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు గంటా బహుమతి ప్రదానం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై బాధ్యత తీసుకుని పర్యావరణాన్ని రక్షిస్తామని.. పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని.. ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తాటితూరు కాజ్ వే పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.శ్రీనివాసరావు, డి.ఎల్.పి.ఓ. సిహెచ్. నిర్మలాదేవి, ఎం.పి.డి.ఓ. కె.వి.నరసింహారావు, డిప్యూటీ ఎం.పి.డి.ఓ. కె.రమేష్ నాయుడు, ఎమ్మార్వో బి.రామారావు తదితరులు పాల్గొన్నారు. సుపరిపాలన ప్రచారం లో గంటా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం తాటితూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకు న్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లను.. చేపడుతున్న అభివృద్ధి పనులను కరపత్రాలు అందజేసి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సరగడ అప్పారావు, వై.అనిల్ ప్రసాద్, గొలగాని నరేంద్ర, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కోరాడ రమణ, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యం గా ప్రభుత్వం పనితీరు : మేయర్,ఎమ్మెల్యే



**గాజువాక :పెన్ పవర్ ,జూలై 19 :**గ్రేటర్ విశాఖ నగరంలో గాజువాక ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 67 వ వార్డు గణేష్ నగర్,బొజ్జన్నకొండ,కృష్ణానగర్,సాయిరాం నగర్,జోగవానిపాలెంలో 3.50 కోట్లతో చేపట్టనున్న ప్రధాన కాలువలు,పైపు లైన్స్,రోడ్లు,కాలువల నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్,ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఏ వార్డు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖ నగరంలోని అన్ని వార్డులు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా ప్రజల దాహార్తిని తీర్చే ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి,సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ పల్లా అచ్చిబాబు,వార్డు తెదేపా,జనసేన అధ్యక్షులు పల్లా కు%శీ%చబాబు,గొలగానిగోపి, కె.సింహాచలం,వాసు,సన్నీ,కమల్,పోలవరపు అప్పారావు,ఖలీమ్,అమ్మాజీ,రామలక్ష్మి,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ.



**హుకుంపేట పెన్ పవర్ జూలై 19.**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధాన్ని వివరిస్తూ. పంచాయతీరాజ్ అధికారులు మరియు స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధం కోసం దుకానుదారులకు అవగాహన కల్పించడం కల్పించారు. అలాగే ప్లాస్టిక్ వాడితే జరిమాన విధించబడుతుందని పంచాయతీ అధికారులు వ్యాపారులను. హెచ్చరించారు. ప్లాస్టిక్ వల్ల కాలుష్యం పెరుగుతుంది. కాబట్టి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అన్నారు ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన డిపిఓ చేతుల మీదుగా క్లాప్ మిత్రాలకు సన్మానించడం చేసారు. క్లాప్ మిత్రాల వల్ల మన పంచాయతీలు కు ఎలాంటి ఉపయోగం ఉంటుందని, క్లాప్ మిత్రాల వలన మన గ్రామాలు ఎంత శుభ్రంగా ఉంటుందో డిపిఓ తెలియజేసారు ఈ కార్యక్రమంలో డిపిఓ కె పి చంద్ర శేఖర్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీపీ రాజబాబు, స్థానిక సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ, ఎంపీటీసీ రమా, ఈవోపీఆర్డి పరమేష్, సెక్రెటరీ సత్యనారాయణ, ఎంఈఓ చెల్లయ్య, పంచాయతీరాజ్ ఏఈ సంజీవరావు,ఐ సి డి సి. సి డి పి ఓ. సువర్ణ, హుకుంపేట పాఠశాల సిబ్బంది వైద్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది,వార్డ్ మెంబెర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు?

## జి.ఓ. నెం.3పై ఈనెల 22న వర్క్‌షాప్

● పాడేరు ఐటిడిఏ ఇన్చార్జి పిఓ జెసి డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 19:** జి.ఓ. నెం.3 మరియు గిరిజన చట్టాలపై ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ఇంచార్జ్ పి.ఓ జె.సి డాక్టర్. ఎం.జె. అభిషేక్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్‌షాప్ గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి అధ్యక్షతన పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో జరగనుంది. విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఆదివాసీ గిరిజన సంఘాలు, మహిళా సంఘాలు, జాయింట్ యాక్షన్ కమిటీలు, సాధన కమిటీలు, గిరిజన విలేఖరుల సంఘాలు, లాయర్ల యూనియన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, గిరిజన పెద్దలు తదితరులు పాల్గొనాలని పి.ఓ కోరారు. జి.ఓ. నెం.3 మరియు ఏజెన్సీ చట్టాలపై తమ అభిప్రాయాలను ఈ వేదికలో వెల్లడించాలని ఆయన సూచించారు.

# పరిశుభ్రత అనేది బాధ్యతగా కాకుండా మన సంస్కృతిలో భాగంగా మారాలని

## కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్ నిర్వహించిన అధికారులు.





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 19 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి కలెక్టరేట్ లో శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర దినంగా పాటిస్తూ కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిస రాలను శుభ్రపరిచారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి టి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.
అనంతరం పరిపాలన అధికారి సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా టి.విజయ్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది బాధ్యతగా కాకుండా మన సంస్కృతిలో భాగంగా మారాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ రోజు నుంచి అన్ని కార్యాలయాలలో, అధికారిక సమావేశాల్లో, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వినియోగాన్ని నిషేధి స్తున్నట్లు తెలిపారు. దీని ప్రత్యామ్నాయం గా స్టీల్ లేదా గాజు బాటిల్స్ వినియోగించాలని కోరారు. కార్యాలయ ఫైళ్ళు, టేబుళ్లు మరియు కార్యాలయ పరిసరాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో చెత్తను తొలగించిన పోలీసులు



**విశాఖ ఉత్తరం పెన్ పవర్ జులై 19 :** స్థానిక 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉన్న చెత్తను పోలీసులు తొలగించారు. స్వర్ణంద్ర, స్వచ్చాంద్ర, కార్యక్రమం లో భాగంగా విశాఖ పట్నం పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు 4వ పట్టణ సీఐ ఎ సత్యనా రాయణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థలను పనికి రాని మొక్కలు ను చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భం గా సీఐ ఎ సత్యనారాయణ మాట్లాడుతు ప్లాస్టిక్ రహిత ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందిం చేందుకు ప్రతిఒక్కరూ సమిష్టిగా కృషి చేయాల న్నారు. ప్రతీ ఒక్కరూ కొద్దీ సమయాన్ని వెచ్చిం చి తమ పరిసర ప్రాంతం లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థలు తొలగించాలని కోరారు.
ఈ కార్యక్రమం లో 4వ పట్టణ ఎస్ ఐ వెంకట రావు, ఎస్ ఐ గణపతి, వరలక్ష్మి, కనక రాజు, వరహాలు, సుమన్, ప్రెసిడెంటిల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్వీ నగర్-పాలగెడ్డ రహదారి పనులపై నిర్లక్ష్యం

- ఆర్అండ్బీ అధికారులపై సీపీఐ మండిపాటు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 19:** అల్లూరి సీతారామరాజు గూడెం కొత్తవీధి మండలంలోని ఆర్వీ నగర్ నుంచి పాలగెడ్డ వరకు ఉన్న అంతర్రాష్ట్ర రహదారి మరమ్మతుల విషయంలో రోడ్లు, భవనాల శాఖ (ఆర్అండ్బీ) అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు విష్ణుమూర్తి ఆరోపించారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన, గత ఏడాది సెప్టెంబరులో సంభవించిన తుఫాన్ కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని గుర్తు చేశారు. అయితే అప్పట్లో ప్రభుత్వమే కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేసి, టెండర్లు పూర్తయ్యాయి. అయినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం హేయమైన నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. "మారుమూల మండలంగా ఉన్న గూడెం కొత్తవీధిని అధికారులు మొదటినుంచి చిన్నచూపు చూస్తున్నారు. కనీసం రాకపోకలకు వీలు కల్పించే రహదారి విషయంలోనూ ఈ విధంగా అలసత్వం ప్రదర్శించడం బాధాకరం," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనులు ఆలస్యం కావడానికి అధికారులు ఉద్దేశపూర్వకంగా కారణమవుతున్నారన్న అనుమానాన్ని వ్యక్తం చేసిన విష్ణుమూర్తి, నిధుల గోల్‌మాల్ కుట్ర ఏదైనా జరుగుతోందా అన్న అనుమానాలు ప్రజల్లో నెలకొన్నాయని అన్నారు. ఈ రహదారి దుర్వ్యస్థత వల్ల గర్భిణీలు, అత్యవసర రోగులు సకాలంలో ఆసుపత్రికి చేరకపోతే, ఆర్అండ్బీ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కవర్ల భగవాన్, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ సంచులను వాడకూడదని రైతు బజార్ అంతటా విస్తృతం గా ప్రచారం

- ఎంవీపీ రైతుబజార్లో ఘనంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 19 :**
ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంతో మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి ఆరో గ్యాంధ్ర ప్రదేశ్ కల సాకారం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలోని ఎంవిపి కాలని రైతుబజార్లోని పరిసరాలను శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సంచులను వాడకూడదని రైతు బజార్ అంతటా విస్తృతం గా ప్రచారం చేశారు. రైతుబజార్లో ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ కి బదులుగా నార సంచులు వాడాలని వివరించారు. రైతుబజార్ పరిసరా ల్లోని వ్యర్థాలను శుభ్ర పరిచారు. అందరితో స్వచ్చాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ అధికారి కె.వరహాలు, సహాయకుడు జి.కనకరాజు, శంకర రావు, జివిఎంసి సిబ్బంది, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ ప్యానల్ లాయర్ శ్రీలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ భవాని, రైస్ కౌంటర్ కె.మురళి కృష్ణ, రైతుబజా ర్ రైతులు, డ్వాక్రా గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం

- 12,13 వార్డులలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జులై 19:**
ప్లాస్టిక్ నిర్మూలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు,స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పర్యవేక్షణలో 12,13 వార్డులలో ప్రతి నెలలో మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన సదస్సు 13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు. ఆధ్వర్యంలో స్వచ్ఛ - సర్వేక్షన్ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. కూటమి నాయకులు పాల్గొని ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించి,ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు ఈ యొక్క స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో వివరించడం జరిగింది. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు ,
సచివాలయం శానిటేషన్ సిబ్బంది, వార్డులకు సంబంధించిన టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది. సూపర్వైజర్లు,ఆర్పీలు,స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎం కు ఘనంగా సత్కరించిన ఆశ కార్యకర్తలు



- ఎఎన్ఎం సేవలు అపూర్వం.
- జోలపుట్టు సచివాలయం ఆశ కార్యకర్తలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 19.** మండలంలో గల జోలపుట్టు సచివాలయంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తూ బదిలీపై కోయురు మండలానికి వెళ్తున్న ఏఎన్ఎం ఎం గౌరమ్మకు జోలపుట్టు సచివాలయ ఆశ కార్యకర్తలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ.. జోలపుట్టు సచివాలయ పరిధిలో ఏఎన్ఎం గౌరమ్మ సేవలు అపూర్వం అన్నారు. విధి నిర్వహణలో ఆశ కార్యకర్తలతో మమేకమవుతు ప్రజలకు వైద్య సేవలు అందించుటకు ముందుకు నడిపించే వారని ఆమె సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్తున్న చోట విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజా మన్ననలు పొందాలని, ఎఎన్ఎం గౌరమ్మ బదిలీపై వెళ్తున్నందుకు బాధగా ఉందని, ఆమె ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి నాగమణి, ఆశ కార్యకర్తలు కిముడు శాంతమ్మ, ఎస్ జయసుధ, కే సుభద్ర, రాధ, జెమ్మ, పుష్ప, కాంతమ్మ, ప్రమీల, పానమ్మ, కొండమ్మ, కమల, బి పుష్ప, బుల్లమ్మ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు



- ప్లాస్టిక్ వస్తువులను తొలగించి, పరిశుభ్రతా చర్యలు చేపట్టిన ఉద్యోగులు
- ఎండాడ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్టణం, జూలై 19 :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టా రు. అధికారులు, సిబ్బంది పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. జూలై మాసంలోని మూడో శనివారం థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొద్దిద్దాం అనే నినాదంలో భాగంగా పనికిరాని పాత వస్తువుల ను, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. కార్యాలయాల ఆవరణల్లోని పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లారు. దోమలు వ్యాప్తి చెందకుండా, అపరిశు భ్ర వాతావరణం లేకుండా మందులను పిచికారీ చేశారు. తుప్పు పట్టిన ఇనుప వస్తువులను తొలగించారు. పేరుకుపోయిన ప్లాస్టిక్ వస్తువులను ఒకచోట వేసి నిప్పంటించారు. పరిసరాల్లో శుభ్రతా చర్యలు చేపట్టారు. అధికారులు, సిబ్బంది ఒకచోట చేరి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకు దామని పేర్కొంటూ సామూహిక ప్రతిజ్ఞలు చేశారు. కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఎండాడ ఆర్.ఆర్. ఆర్. సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదామని పిలుపునిచ్చారు.

## ప్లాస్టిక్ కాలుష్య నివారణ బాధ్యత అందరిపైనా ఉంది






ఐటీడీఏ ఇన్చార్జి పీవో జెసి ఎం.జె.అభిషేక్ గౌడ

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 19:** ప్లాస్టిక్ కాలుష్య నివారణ బాధ్యత ప్రతీ ఒక్కరిదీ అని ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం. జె.అభిషేక్ గౌడ పేర్కొన్నారు. శనివారం పాడేరు ఐటిడిఏ కార్యాలయం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించిన స్వచ్ఛాంధ్రా - స్వర్ణాంధ్రా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందని, వారపు సంతలు, పర్యాటక ప్రాంతాలలో వాటర్ బాటిళ్ల వినియోగాన్ని నివారించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల నీటి వనరులు తీవ్రంగా కాలుష్యానికి గురవుతుండటాన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ ఓలు తదితర అధికారులు ప్లాస్టిక్ నిషేధానికి గట్టి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్‌ను వాడకూడదన్న బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట్ సాహిత్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ భూమిలో నలభై వందల ఏళ్ల పాటు మిగిలి, పర్యావరణాన్ని హానిచేస్తుందని పేర్కొన్నారు. ఇది జల కాలుష్యానికి దారితీస్తుందనీ, దీని వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. విశ్వేశ్వర నాయుడు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, ఇతర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపిపి






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ జూలై 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఎంపీపీ బోయిన కుమారి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ అన్నాజి రావు, డిప్యూటీ ఎంపీడీవో మహేష్, స్థానిక సర్పంచ్ కోర్ర సుభద్ర లతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని వాటిని నిషేధించాలని అన్నారు. అలాగే వర్షాకాలం కనుక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అనారోగ్య సమస్యలు సంభవించకుండా ముందుకు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఫోటో ఉంటేనే చంద్రబాబుకి వణుకు

- కూటమి చెప్పిందొకటి.చేసేది మరొకటి!
- మేనిఫెస్టో అంశాలు అన్నీ అబద్ధాలే!
- 34వార్డు బాబు షూరిటీ మోసం గ్యారంటీలో వాసుపల్లి ధ్వజం.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 19 :** జననేత జగనన్నను ఓడించేందుకు ఒంటరిగా వచ్చే దమ్ము లేక చంద్రబాబు మూకుమ్మడిగా పార్టీలతో జతకట్టి గెలిచినప్పటికీ నిజమైన ప్రజాబలంలో వైయస్సార్సీపిదే విజయమని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా జగనన్న పై పెంచుకున్న ప్రజా ఆదరణ చూసి చంద్రబాబు ఓర్వలేక అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు అన్నారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో వాసుపల్లి తో పాటు స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ బోలవరపు జాన్ వెస్లీ,జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్ పాల్గొని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు మా జగనన్న పేరు వెంటనే చంద్రబాబుకు వెన్నులో వణుకు పుడుతుందని వాసుపల్లి అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ తిరిగినా ఏ నోట విన్న ఇంకా జగనన్న మాటే వినిపిస్తుందన్నారు. ఆయన ఇంటింటికీ ఇచ్చిన సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంలో పేదలకు చేరడం లేదన్నారు. జగన్ ఫోటో ఉంటేనే వణికిపోతున్న పచ్చనేతలు ఆయన పథకాలను కూడా కనుమరుగు చేశారని సంబర పడిపోతున్నార న్నారు. కానీ త్వరలో జగనన్న ప్రభుత్వం రానున్నదని, పేదల పక్షాన వైఎస్ఆర్సిపి నిలబడి న్యాయ పోరాటం చేస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో శ్రీ ఎర్నిమాంబ ఆలయ చైర్మన్ లండ రమణ, రాష్ట్ర నాయకులు లింగం శీను, జిల్లా వాలంటరీ విభాగం ఉపాధ్యక్షుడు దూడ అప్పారావు, అది విష్ణు, బడ్డీ బోయిన అప్పారావు, గరికిన వెంకటేష్, కడవల నాగమణి, అంబటి అప్పలరాజు, సీనియర్ నాయకులు గార తాత అబ్బాయి, పిల్లి సత్తిబాబు, యేసాలపు రాజు, వాసుపల్లి చిన్న, సూరాడ లక్ష్మణరావు, నగల శ్రీను, చల్ల పిల్లి సత్తిరాజు, గాలి పార్వతి, వాసుపల్లి ధనరాజు, స్టేట్ మాజీ డైరెక్టర్ రేయి డేవిడ్ రాజ్ ,స్టేట్ %=×% సెక్రటరీ దస్మాంతుల చిన్ని, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆది విష్ణు, కార్పొరేటర్ బిపిన్ జైన్, కో ఆప్షన్ నెంబర్ షరీఫ్,%జుఇ% కార్పొరేటర్ పచ్చరపల్లి రాము, వార్డ్ ప్రెసిడెంట్ వాసు పీతల, భీశెట్టి ప్రసాద్,రాజా రెడ్డి, ముత్తబాటుల రమేష్ ,లక్ష్మి,దశమంతులు మాణిక్యాలరావు,నీలపు సర్వేశ్వర రెడ్డి, ముజీబ్ ఖాన్, మెహమ్మద్ యాషిన్ ,అరుగుల రాజుబడిబోయిన గోవిందా,లక్ష్మి, సాయి ,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు ఆకుల శ్యామ్,సూర్య నాయుడు,సువర్త రాజు,కొణతాల కృష్ణవేణి,కోటి, కోరాడ సురేష్, సాగర్, రాంరాజు, బుల్లెట్ రవి,తమ్మినేని శ్రీను,చేపల నూకరాజు (బుద్ది ), పడాల సూర్య,చింతకాయల వాసు, చేపల రాజు, మౌళిష్,నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి బ్యాంక్ రుణాలు మంజూరుకై చైర్మన్ కి వినతి



**గాజువాక :పెన్ పవర్ ,జూలై 19**

బి హెచ్ ఈ ఏల్ ,హెచ్ పి వి పి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు ఆధ్వర్యంలో

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మెన్ కోన తాతా రావు ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నటువంటి కుటుంబాలలో ఎస్సీ ఎస్టీ లు వ్యాపారం చేసే వాళ్ళకి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్లే వారిని ప్రోత్సహించాలని లోన్స్ ఇప్పించే విధంగా కృషి చేయాలని కోరారు . దానికి వారు సానుకూలంగా స్పందించి నిజాయితీగా వ్యాపారం చేసుకున్న ప్రతి ఒక్క కుటుంబానికి కూడా

డిసిసిబి తరఫున ప్రోత్సహిస్తామని తక్కువ వడ్డీ రేట్లకే లోన్స్ వస్తాయని హామీ ఇచ్చారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు . ఈ కార్యక్రమంలో కొల్లి దేముడు, కంచిపాటి ప్రకాష్, ముద్రగడ శ్వేత, టెక్కలి భాస్కరరావు పాల్గొన్నారు అని ఒక ప్రకటనలో తెలియజేయుచున్నాను

## పేద కుటుంబానికి వాసుపల్లి రూ.5000 ఆర్థిక సాయం

**దక్షిణ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే నిస్వార్థ సేవలు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 19** :దక్షిణ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి, గణేష్ కుమార్ నిస్వార్థ సేవలో నిరంతర ఆర్థిక సాయం చేస్తుండడం ఆదర్శంగా నిలుస్తున్నాయి. శనివారం ఉదయం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఓ పేద ఇంటికి వెళ్లిన వాసుపల్లికి వారి కష్టాలు చూసి చలించి తన సొంత నిధులతో ఆడారి వెంకటలక్ష్మికి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచమని చెప్పి బిల్లులు మోత మోగించడమే కాక ఆ పేరుతో పథకాలు తొలగించడం పట్ల పేదలు ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. మళ్లీ ఇప్పుడు స్మార్ట్ మీటర్లు అమర్చి స్మార్ట్ గా ప్రజల నుండి వసూలు చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీనిని ప్రజలు వ్యతిరేకించాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,33 వ వార్డు ప్రెసిడెంట్ ముత్తాబత్తుల రమేష్, 33వ వార్డు ఎక్స్ కార్పొరేటర్ పచ్చి పిల్లి రాము, సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు వాసాల సుబ్రమణ్యం (సువార్త రాజు), ఆకులు శ్యామ్, సూర్య నాయుడు, అరుగుల రాజు,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీల నిర్వహణకు విశాఖ అనుకూలం







- అంతర్జాతీయ క్రీడావేదికగా విశాఖను తీర్చిదిద్దుతాం
- ఏపీలో క్రీడాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి
- క్రీడలు, క్రీడాకారుల విషయంలో శాప్ రాజీపడేది లేదు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జులై 19 :**ఒలింపిక్స్ స్థాయి క్రీడాసదుపాయాలు కల్పనకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతిపాదిం చాలి వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు విశాఖపట్టణం అనుకూలం గా ఉంటుందని, అత్యుత్తమ ప్రమాణాలతో అంతర్జాతీయ క్రీడావేదికగా విశాఖను తీర్చిదిద్దుతామని వెస్ట్ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు(గణబాబు), శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. స్థానిక జీవీఎంసీ అక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్సులో నిర్వహించిన 10వ ఏపీ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ ఛాంపియన్షిప్ పోటీలను వారిరువురి చేతులు మీదుగా శనివారం ప్రారంభించారు. తొలుత వివిధ జిల్లాల నుంచి వచ్చిన స్పోర్ట్స్ టీమ్లు మార్చ్పాస్ట్ నిర్వహించిన అనంతరం శాప్ డైరెక్టర్లు, అక్వాటిక్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పావురాలను విడిచిపెట్టి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఏపీలో క్రీడాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్రీడలు అభివృద్ధి చెందాయంటే ఆనాడు ఆయన చేసిన అభివృద్ధే కారణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్విమ్మింగ్ పూల్స్ అన్ని మున్సిపాలిటీలు, అర్బన్ అథారిటీ పరిధిలో ఉన్నాయని, స్విమ్మింగ్ పూల్స్ నిర్వహణ విషయంలో సంబంధిత శాఖలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. దీనిపై ఏపీ స్పోర్ట్స్ అథారిటీ కూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. క్రీడలు, క్రీడాకారుల విషయంలో శాప్ రాజీపడే ప్రసక్తే లేదని, క్రీడాకారులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని క్రీడలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సాయశక్తులా కృషి చేస్తుందన్నారు. పీ-3, పీ-4 విధానంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు పారిశ్రామికవేత్తులు, వ్యాపారవేత్తలు, దాతలు ముందుకొచ్చి క్రీడాసదుపాయాలకు కల్పనకు సహకరించాలని కోరారు. దీనికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, శాప్ నుంచి సంపూర్ణ సహకారం, ప్రోత్సాహం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నా రు. మెగా క్రీడా వేదికగా విశాఖను తీర్చిద్దుతాం.

రాష్ట్రంలోనే క్రీడలకు విశాఖపట్టణం పెద్దపీట వేస్తుందని, జాతీయ, ఏషియన్, అంతర్జాతీయ క్రీడలను సైతం నిర్వహించుకునేందుకు అనుగు ణంగా మెగా క్రీడా వేదికగా తీర్చిదిద్దుతామని వెస్ట్ ఎమ్మెల్యే పీజీవీఆర్.నాయుడు(గణబాబు) అన్నారు. అంతర్జాతీయ పోటీల నిర్వహణకు విశాఖ అనుకూలంగా ఉంటుందని, విశాఖలో నూ ఒలింపిక్స్ స్థాయి క్రీడాసదుపాయాలు కల్పించేందుకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతిపాదించాలని అన్నారు. 32 క్రీడలకుగానూ 8 క్రీడలకు విశాఖపట్టణం వేదికగా నిలుస్తుందన్నారు. ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలు సైతం ఇక్కడ అనేకమంది ఉన్నారన్నారు. 2027లో విశాఖపట్టణంలో ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించనున్నారని, దానికి అనుగుణంగా క్రీడాసదుపాయాలు కల్పించేందుకు శాప్, వీఎమ్ఆర్డీఏ కృషి చేస్తుందన్నారు.డీఎస్ఏ ఇండోర్ హాలు పరిశీలన..విశాఖపట్టణంలోని పాండురంగా పురంలో ఆధునికరిస్తున్న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ హాలు పనులను శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం పరిశీలించారు. త్వరిత గతిన పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించా రు. పోస్టర్ ఆవిష్కరణ.ఆగస్టు 15, 16 తేదీల్లో వైజాగ్లో నిర్వహించనున్న "న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్ వైజాగ్" పోటీలకు సంబంధించిన పోస్టర్ను నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు శాప్ ఛైర్మన్ రవినాయుడు విశాఖపట్ట ణంలోని అక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఈరోజు ఆవిష్కరించారు. కరణం మల్లీశ్వరిని కలిసిన శాప్ ఛైర్మన్.రిటైర్డ్ ఇండియన్ వెయిట్ లిఫ్టర్ శ్రీమతి కరణం మల్లీశ్వరిని విశాఖపట్టణం లోని ఓ హొటల్లో శాప్ ఛైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్లో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీని స్థాపించాలని, దానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆమె కూడా సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు పి.బి.వి.ఎస్.ఎన్.బుచ్చిరాజు, కొవ్వాసు జగదీశ్వరి, ఎమ్.డి.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## సింగల్ యూజ్ ప్లాస్టిక్ వలన జరుగు నష్టాలు అవగాహన ర్యాలీ







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 19 :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం కింగ్ జార్జ్ ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఐ. వాణి థీమ్ అయిన ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ మీద ఆసుపత్రి డాక్టర్స్, నర్సులు, నర్సింగ్ విద్యార్థు లు మరియు సిబ్బందితో ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించి, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వలన జరుగు నష్టాలు తెలియచేస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రం లో కలిసి పోవడం వలన సముద్ర జీవాలకు కూడా ప్రమాదకరం అని పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని క్యాన్సర్ కి కూడా ఇది ఒక కారణం కాబట్టి, అందరూ ఈ వ్యర్థాలు బయట పడవేయకుండా రీసైక్లింగ్ చేసే సంస్థలకు అందచేసి ఈ వ్యర్థాల వలన కలిగే నష్టాలను తగ్గించడానికి కృషి చేయాలి అని అవగాహన కల్పించారు. నర్సింగ్ స్టూడెంట్స్ కి ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ మీద పోటీలు నిర్వహించి ప్రైజెస్ కూడా అందచేయడం జరిగింది తర్వాత హాస్పిటల్ లో %ూఖూ% మీద ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్.ఐ వాణి గారితో పాటు డిప్యూటీ సూపరింటెండెం ట్లు డా.డి. రాధాకృష్ణన్, డా.జి.వాసవిలత, డా.వి.రవి, అడ్మినిస్ట్రేటర్ బి. వి. రమణ, స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డా.ఏ.రాజేష్, ఆర్ ఎం ఒ బంగారయ్య,నర్సింగ్ సూపరింటెండెంట్లు సి.హెచ్.పద్మావతి. మినిస్టీరియల్ సిబ్బంది మరియు నర్సింగ్ స్టూడెంట్స్ ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని



- పలు కేసులు ఉన్న నిందితుడు కుప్పిలి నవీన్ పై పి.డి.యాక్ట్
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 19 :**చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, పలు కేసుల్లో నిందితుడిగా అరెస్టయిన రాజాం మండలం గురువాం గ్రామానికి చెందిన కుప్పిలి నవీన్ (19సం.లు) అనే వ్యక్తిపై పి.డి.యాక్ట్ ప్రయోగించి, ముందస్తు నేర నియంత్రణ చర్య ల్లో భాగంగా అతడిని నిర్భందించి, విశాఖపట్నం కేంద్ర కారాగానికి తరలించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 19న తెలిపారు. విజయన గరం జిల్లా రాజాం మండలం గురువాం గ్రామం లో నివాసం ఉంటున్న నిందితుడు కుప్పిలి నవీన్ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి, ప్రజలతో అహంకారంతో దురుసుగా ప్రవర్తిస్తూ, ఇతరులకు హాని కలిగించే విధంగా చిన్న చిన్న విషయాలకే గొడవలు పడుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, గత ఐదు సంవత్సరాల్లో విజయనగరం జిల్లా రాజాం పోలీసు స్టేషనులో 4 కేసుల్లోను, సంతకవిటి పోలీసు స్టేషనులో 8 కేసుల్లోను (మొత్తం 12కేసులు) నిందితుడిగా అరెస్టు అయ్యారన్నారు. కుప్పిలి నవీన్ ప్రవర్తన సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా కుప్పిలి నవీన్ (19 సం.లు)పై పి.డి.యాక్ట్ అమలు చేయాలని కోరుతూ రాజాం పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని సిఫార్సుచేస్తూ జిల్లా కలెక్టరు డా. బి.ఆర్. అంబేద్కర్ గార్కి ప్రతిపాదనలు పంపామన్నా రు. నిందితుడు కుప్పిలి నవీన్ పై ఇప్పటికే రాజాం పోలీసు స్టేషనులో రౌడీ షీటు ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. రాజాం పోలీసుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబే ద్కరు పరిశీలించి, నిందితుడి ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి, నిందితుడు కుప్పిలి నవీన్ ను నిర్భందించి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, చైన్ స్నాచింగ్స్, రోబరీ, గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణకు పాల్పడినా, భూదురాక్రమణలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టడానికి వెనుకాడబో మన్నారు. నిందితుల ప్రవర్తనను ఎవ్వడప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీట్లు ప్రారంభించడం, పి.డి.యాక్టుకు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్భందిస్తామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాల ని, నేర ప్రవృత్తిని విడనాడాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.

## పెందుర్తి పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం



**పెందుర్తి, పెన్ పవర్, జూలై 19 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి ఆదేశాల మేరకు, జోన్-2 డీసీపీ మేరీ ప్రసాంతి మార్గదర్శనంలో, వెస్ట్ సబ్డివిజన్ ఏసీపీ పృధ్విరాజు పర్యవేక్షణలో ఈ రోజు పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ నాయకత్వంలో స్వచ్ఛంద్ర మరియు స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణ, కార్యాలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు మరియు స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త దుమ్ము తొలగించడమే కాకుండా, వాహనాల నిలిపివేతను క్రమబద్ధీకరించడం, చెత్త నిర్మూలన వంటి చర్యలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది అందరూ సమిష్టిగా పాల్గొని, శ్రద్ధా భక్తులతో శు భ్రతా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా శుభ్రత పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం ఏర్పడి, ఇతర శాఖలకు కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సాగింది. పౌరుల్లో స్వచ్ఛత పట్ల అవగాహన పెంచడం, ప్రజాస్వామిక కర్తవ్యంలో భాగంగా పోలీసులు కూడా ముందుండి మద్దతు ఇస్తున్నదీ కార్యక్రమం ఒక ప్రతిభావంతమైన మానవీయ చొరవగా నిలిచిందని అన్నారు.ం

## నేత్రపర్వంగా సాగిన స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, జూలై 19 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం,

శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. గరుడ సేవలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# సిపి ఆదేశాలతో పెందుర్తి పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్ల రికవరీ మేళా





**పెందుర్తి, పెన్ పవర్, జూలై 19 :** విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ శంకబ్రాత బాగ్చి ఆదేశాలతో పెందుర్తి ఏరియాలో పోయిన 40 సెల్ ఫోన్లు రికవరీ చేసిన క్రైమ్ పోలీసులు. విశాఖపట్నం సిటీ, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిదిలో పోయిన 40 సెల్ ఫోన్లను సీఈఐఆర్ యాప్ ద్వారా డేటా తీసుకొని, ఈ నెలలో రికవరీ చేశారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ క్రైమ్ కె.లతా మాధురి, ఏసీపీ క్రైమ్ డి.లక్ష్మణరావు పర్యవేక్షణలో వెస్ట్ సబ్-డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరావు అద్వర్యంలో ఎస్సై డి.సూరిబాబు 40 సెల్ ఫోన్లను రికవరీ చేసినారు , వాటి విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుంది. సదరు ఫోన్లను ప్రాపర్టీ మేళాలో పోలీస్ బెరక్స్ వద్ద విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రాత బాగ్చి చేతులమీదుగా పిర్యాదుదారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఫోన్స్ దొరికిన ప్రతి పిర్యాదు దారునికి ఫోన్ చేసి, పిలిచినప్పుడు పోలీస్ బెరక్స్ కి వెళ్లి తీసుకోగలరని తెలియజేయదమైనది. ఫోన్లు రికవరీలో ఉత్తమ ప్రతిభ కనపరచిన సిబ్బంది పెందుర్తి పోలీస్ స్టేషన్లో విధులు నిరవర్తిస్తున్న
క్రైమ్ ఎస్సై డి.సూరి బాబు, ఏఎస్ఐ కె.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ జి.నాగరాజు, కానిస్టేబుల్ టి.శివప్రసాద్, డబ్ల్యూపీసి ఆర్.సంతోషి, కానిస్టేబుల్ ఎల్ ఎస్ నాయుడు, జి శ్రీనివాసరావు, ఆర్ వెంకటేష్ ఉన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 19 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" పై అవగాహన ర్యాలీ





- ప్లాస్టిక్ అనార్థలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహణ.
- ప్లాస్టిక్ కవర్లు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తప్పవు.
- ప్లాస్టిక్ అమ్మకప్పు దారులపై ఐదు వేల రూపాయలు జరిమానా విధింపు.
- పరిశుభ్రత, పారిశుద్యం స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం.
- మండల ఎంపీడీవో వి సూర్యనారాయణమూర్తి.
- మండల తహసిల్దార్ కే శంకర్రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 19.** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల అభివృద్ధి అధికారి వి సూర్య నారాయణమూర్తి, తహసిల్దార్ కే శంకర్రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నెల మూడవ శనివారం మండలంలోని అన్ని పంచాయితీలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, ప్రజలకు అవగాహన కార్యక్రమలు నిర్వహించడంలో భాగంగానే శనివారం మండల కేంద్రంలో జరిగే వారపు సంతలో ఎస్ ఏ ఎస్ ఏ కార్యక్రమం నిర్వహించారు. "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీలో సంతకు వచ్చిన ప్రజలకు ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి, మండల తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లను నిషేధించిందని, ప్లాస్టిక్ కవర్లు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తప్పవన్నారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించే వ్యాపార దుకాణాల యజమాని యొక్క మొత్తం సామాన్లు ప్రభుత్వ నియమాల నిబంధనల ప్రకారం జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక మార్లు స్థానిక వ్యాపార యజమానులకు నోటీసులు సైతం జారీ చేశామని, ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని ఉల్లంఘించిన వారి దుకాణాలను జప్తు చేయుటకు వెనుకడబోమని వారు హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలు తప్పనిసరిగా పాటిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహాయ సహకారులు అందించాలన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం అన్నారు. తదనంతరం వారపు సంతలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నా వ్యాపారులకు 5 వేల రూపాయల జరిమానా విధించారు. వ్యాపారస్తులు, కొనుగోలుదారులు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా విడిచి పెట్టాలనీ, గుడ్డ సంచులు, ప్రభుత్వం ముద్రించిన కవర్లు వినియోగించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జి మురళీకృష్ణ, ఏపీవో వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు సింహాచలం, సత్య ప్రకాష్, వి సోమేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీలు శంకర్రావు, సూర్య నారాయణతో పాటు వివిధ పంచాయతీల కార్యదర్శులు, ఎంపీడీవో, రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



# డోలీమోతతో వాగు దాటి గర్భిణిని తరలింపు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలంలోని చల్లనిశిల్ప గ్రామానికి చెందిన సావిత్రి (35)కు శుక్రవారం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డోలీమోత సాయం తీసుకోవాల్సి వచ్చింది. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో వారు ఆమెను డోలీలో మోసుకుంటూ పిల్లిగెడ్డ వాగును దాటించి ప్రధాన రహదారి వరకు తీసుకువచ్చారు. అక్కడి నుంచి అంబులెన్సు ద్వారా ఆమెను సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్సీ) తరలించారు.ఏళ్ల తరబడి సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ తమ గ్రామ రహదారి సమస్యకు పరిష్కారం దొరకడం లేదని, మౌలిక సదుపాయాల లేమితో ఇలాంటి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఇలాంటి పరిస్థితులు ఇక పునరావృతం కాకూడదు. కనీసం ఈ సంఘటన అనంతరం అయినా అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి," అంటూ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర సమాచార కమిషనర్







**సింహాచలం, పెన్ పవర్, జూలై 19 :** శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్, చావలి సునీల్, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి. వేంద్ర త్రినాధరావు ఆహ్వానం పలికారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు నాదస్వర వేదమంత్రాలతో ముందుగా స్వామివారి కప్పస్తంభము ఆలింగనము చేయించి, స్వామివారి బేడ మండపం ప్రదక్షణ, అనంతరము ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, వేద పండితులు వేద ఆశీర్వచనము, అనంతరము ఆలయ ఈవో స్వామి వారి జ్ఞాపకం, ప్రసాదములను అందజేశారు. వీరితో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి జివిఎస్కె ప్రసాద్, పిఆర్ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

# టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం పార్టీ

**తిరుపతి: పెన్ పవర్, జూలై 19 :** టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం పార్టీ అని తిరుపతి మేయర్ శిరీష అభివర్ణించారు. కాలకేయుల్లా టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆమె మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం లో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలపై నిరసన తెలియజేస్తూ తిరుపతి లో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.. ఆర్కే రోజాపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా మాట్లాడారని తప్పుపట్టారు. రోజా మీద దారుణమైన వ్యాఖ్యలు చేస్తే మహిళా కమిషన్ ఏం చేస్తుందంటూ ఆమె ప్రశ్నించారు. మహిళా కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించారా?. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపితే ఇష్టానుసారంగా మాట్లాడతారా?. రోజా మీద చేసిన వ్యాఖ్యలు మీ ఇంట్లో ఆడవారి మీద చేస్తే మీరు ఊరుకుంటారా? అని దుయ్యబట్టారు.

గతంలో బండారు సత్యనారాయణమూర్తి, అయ్యన్న వంటి వారు రోజాపై అసభ్యకరంగా మాట్లాడారు. విజయమ్మ, భారతమ్మ గురించి ఐటీడీపీ వాళ్లు దారుణంగా ట్రోల్ చేశారు. మహిళలంటే టీడీపీకి గౌరవం లేదు. ఉప్పాల హారికపై దాడి మరువక ముందే ఆర్కే రోజా మీద అసహ్యంగా మాట్లాడుతున్నారు. మహిళా మీద దాడి జరిగితే తాట తీస్తామని చెప్పిన పవన్ కల్యాణ్ ఎక్కడ ఉన్నారు?. భాను ప్రకాష్ తాట ఎందుకు పవన్ తీయలేదు" అంటూ శిరీష నిలదీశారు. కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నగర అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి, మహిళా విభాగం నాయకురాళ్లు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, జూలై 19 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద సేవలో భాగంగా పాలకొల్లు లక్ష్మినారాయణ మనోరథ్ తండ్రి: ఈశ్వరరావు, చిరునామా: డో.నెం. 2-159/2, చంద్ర గార్డెన్స్, విజనిగిరిపాలెం, సింహాచలం వారు శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదమునకు లక్ష రూపాయల విరాళాన్ని, ఆ ప్రోటోకాల్ ఆఫీస్ నందు సీనియర్ సహాయకులు సూర్యనారాయణకు నగదు రూపంలో అందజేశారు. విరాళంపై సంబంధించిన రుసుము చెల్లించి, రశీదు పొందారు. తదనంతరం స్వామివారి దర్శనము అనంతరము స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు ఈ ఉదార సేవకు దేవస్థాన తరఫున వారి కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈశ్వరరావు కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ం

# ఏపీలో తారాస్థాయికి కక్షసాధింపు రాజకీయాలు

**ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం పెన్ పవర్, జూలై 19 : :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు తారాస్థాయికి చేరాయని వైయస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మద్యం అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడంపై ఆయన స్పందించారు. ఉద్యోగులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకుని అక్రమ కేసులో మిథున్‌రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలతో సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుండడంతోనే వైయస్ఆర్సీపీలోని కీలక నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. 2014%-%19లో చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలోని మంత్రులు, సన్నిహితులపై దాదాపు 13 అవినీతి కేసులు ఉన్నాయని, ఇందులో మద్యం కుంభకోణం కేసు కూడా కీలకమైందన్నారు. ఈ కేసులను నిర్వీర్యం చేసేందుకు నేడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుంటున్నారని విమర్శించారు. 2014%-%19 మధ్య లిక్కర్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని, అలాంటి చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి రాగానే వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిపై కక్షసాధింపుతో ఎదురు కేసులు పెట్టిస్తున్నారన్నారు. వైయస్ఆర్సీపీ హయాంలో ఒక్క బెల్ట్ షాపు లేదని, ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం దుకాణాలు నిర్వహించిందన్నారు. కానీ నేడు ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ప్రజాప్రతినిధులు మద్యం మాఫియా చేస్తున్నారని విమర్శించారు. ఎంపీ మిథున్‌రెడ్డి వైఎస్ జగన్‌కు సన్నిహితంగా ఉంటారని, అందుకే ఆయన్ను అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబు చర్యలకు తప్పకుండా భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సిట్ కట్టుకథలతో అల్లుతున్న మద్యం అక్రమ కేసు న్యాయస్థానాల్లో నిలబడదని తెలిపారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం

## శ్రమదానం చేసి, పరిశుభ్రతకు నాంది పలికిన అనకాపల్లి జిల్లా పోలీసులు







**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 19 :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో పరిశుభ్రత కీలకమని భావిస్తూ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన శ్రమదాన కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ నాయకత్వం వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, కార్యాలయ ప్రాంగణం, వాహనాల పార్కింగ్ స్థలాలు, రికార్డు గదులు, ఇతర ప్రదేశాలను శుభ్రం చేశారు. చెత్తను తొలగించటం, మొక్కల చుట్టూ కలుపు తీయటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం కార్యక్రమంలో భాగమయ్యాయి. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాదని, ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన కల్పించటం పోలీసుల బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ నివాస ప్రదేశాలు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా చెత్త నిర్వహణ కోసం ప్రత్యేకంగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్‌లు, ప్లాస్టిక్ గ్లాసులు వాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఇన్స్పెక్టర్లు బాల సూర్యరావు, లక్ష్మీ, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, అంజిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొని పరిశుభ్రతకు తమ వంతు కృషిని అందించారు.

# గంజాయిని నిర్మూలించేందుకు బహుముఖ ప్రణాళికలను అమలు చేస్తున్నాం





**విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జూలై 19** :గజపతినగరం సర్కిల్ కార్యాలయ పలు రికార్డులను, సిడి ఫైల్స్ కు వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసిన విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి,వార్షిక తనిఖీల్లో భాగంగా గజపతినగరం సర్కిల్ కార్యాలయాన్ని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీ నాథ్ జట్టి జూలై 19న సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి గార్కి జిల్లాఎస్పీ వకుల్ జిందల్,బొబ్బిలి డిఎస్సీ జి. భవ్య రెడ్డి, గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ స్వాగతం వలికి, పుష్ప గుచ్చం నుఅందజేసారు. అనంతరం, డిఐజి గారు, ఎస్పీగారు మరియు బొబ్బిలి డీఎస్పీ సర్కిల్ ఆఫీసు పరిసరాలను పరిశీలించి,మొక్కలను నాటారు.ఈ సందర్భం గా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ- వార్షిక తనిఖీల్లో భాగంగా గజపతినగరం సర్కిల్ ఆఫీసును సందర్శించా మన్నారు. సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులను, సర్కిల్ కార్యాలయంలోని పలు రికార్డులను, సిడి ఫైల్స్ ను డిఐజి తనిఖీ చేసామన్నారు. విశాఖ రేంజ్ పరిధిలో 3వేలు స్కూల్స్, కాలేజ్లోను, గ్రామా ల్లోను 12వేల మాదక ద్రవ్యాలు, సైబరు క్రైం, మహిళల భద్రత, రహదారి భద్రతపట్ల అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన యువతను సాధారణ స్థితికి తీసుకొని వచ్చేందుకు డీ-అడిక్ష న్ సెంటర్స్ లో చేర్పించి, స్వస్థత చేకూర్చామ న్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రజలం దరూ సహకరించాలన్నారు.ప్రతీ ఒక్కరూ బాధ్య తతో వ్యవహరించి, మాదక ద్రవ్యాల వినియో గం, విక్రయం, సాగు, రవాణ సమాచారాన్ని 1972కు అందించాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా డ్రోన్స్ ను కూడా వినియోగిస్తున్నామన్నారు. గంజాయి
అక్రమ రవాణదారులు అవలంభిస్తున్న విధానాలకు అనుగుణంగా రైళ్ళు, బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నామన్నారు.రహదారి ప్రమాదాలు జరగకుండా చూడాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులను, స్టాపర్లు, లైటింగును ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద నిరంతరం
వాహన తనిఖీలు జరగాలని, ఎప్పటి కప్పుడు చెక్ పోస్టుల పని తీరును అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని, గంజాయి వ్యాపారంతో సంపాదించిన ఆస్తులను గుర్తించి, జప్తు చేస్తున్నామన్నారు. గంజాయి వ్యాపారాలకు తరుచూ పాల్పడుతున్న వ్యక్తులపై పిట్ ఎన్.డి.పి.ఎస్. యాక్టును కూడా ప్రయోగించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. గంజాయి నియంత్రణకు బహుముఖ ప్రణాళికలను
అవలంభించి, గంజాయిని రేంజ్ పరిధిలో నిర్మూలిస్తామని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి తెలిపారు.
ఈ వార్షిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, బొబ్బిలి డిఎస్సీ జి.భవ్యారెడ్డి, గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ, ఎస్బీ సీఐ ఏవి లీలారావు, గజపతినగరం సర్కిల్ ఎస్ఐలు కే.కే.కే. నాయుడు, మహేష్, జయంతి, సీతారాం
మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడమాలిపుట్టులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





- **ఎంపీపీ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ.**
- **ప్రధానోపాధ్యాయురాలు పాంగి ఈశ్వరమ్మ.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 19.**మండలంలో గల పెదగూడ పంచాయతీ గూడమాలిపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించామని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పాంగి ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ.. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణము నుండి గ్రామ నలుమూలల అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుట కృషి చేయాలనీ, ప్లాస్టిక్ నిర్ములిద్దాం - ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం అనే నినాదాలతో ముందుకు వెళ్లలన్నారు. ప్లాస్టిక్ కవర్లు వల్ల మానవాళికి, మూగజీవాలకు పెను ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించి బయట పారబోస్తే భూమిలో కలవటం సాధ్యం కాదని అది వాతావరణానికి పెను ముప్పుగా మారుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు గుడ్డ సంచులు వాడాలనీ, వాతావరణాన్ని కాపాడుటకు మొక్కలు నాటుదాం - కాలుష్యాన్ని కాపాడుకుందాం అని పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ కవర్లు వద్దు - గుడ్డ సంచులు ముద్దు అంటూ విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి పద్మషెన్, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హంద్రీనీవా గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు

- మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఫైర్
- అనంతపురంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి సాకె శైలజానాథ్
- హంద్రీనీవాను 5 టీఎంసీల తాగునీటి ప్రాజెక్ట్‌గా మార్చిన ఘనుడు చంద్రబాబు
- 1995-2004లో చంద్రబాబు ఈ ప్రాజెక్ట్ కు చేసిన వ్యయం రూ.13.75 కోట్లు
- 3850 క్యూసెక్కుల నీటిని తెచ్చుకునేలా వైయస్ఆర్ హంద్రీనీవాకు రూపకల్పన
- రూ.7వేల కోట్లతో తొలిదశ పనులు పూర్తి
- రాష్ట్ర విభజన తరువాత కూడా హంద్రీనీవాను ఏటీఎంగా మార్చిన చంద్రబాబు
- సిగ్గు లేకుండ హంద్రీనీవాను తానే పూర్తి చేశానని చెప్పుకుంటున్నాడు
- ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి సాకె శైలజానాథ్

**అనంతపురం: పెన్ పవర్, జూలై 19 :** హంద్రీనీవా ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత సీఎం చంద్రబాబుకు లేదని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సాకె శైలజానాథ్ మండిపడ్డారు. అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ హంద్రీనీవాను కేవలం 5 టీఎంసీల తాగునీటి ప్రాజెక్ట్ స్థాయికి కుదించిన ఘనుడు చంద్రబాబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్గీయ వైయస్ఆర్ ఆనాడు రాయలసీమ కష్టాలను తీర్చడానికి 3850 క్యూసెక్కుల నీటిని తీసుకువచ్చే ప్రాజెక్ట్‌గా హంద్రీనీవాకు రూపకల్పన చేశారని వెల్లడించారు. సిగ్గులేకుండా చంద్రబాబు హంద్రీనీవాను తానే పూర్తి చేశానంటూ అబద్దాలు మాట్లాడటాన్ని చూసి రాయలసీమ వాసులు నవ్వకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే..
తాజాగా నంద్యాల జిల్లా మల్యాల వద్ద హంద్రీనీవా వద్ద జలాలను విడుదల చేసే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. గతంలోనే ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేయడం జరిగింది. అలాంటి ప్రాజెక్ట్ వద్దకు మళ్లీ సీఎం స్థాయిలో వెళ్లి జలాలను విడుదల చేయడం కొంత ఆశ్చర్యం కలిగించింది. ఎంతో అట్టహాసంగా ఈ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. రాయలసీమ గురించి ఏనాడు పట్టించుకోని చంద్రబాబు హంద్రీనీవా గురించి మాట్లాడటం, తన ఘనతగా చాటుకోవడం హాస్యాస్పదంగా ఉంది. 1983లో ఇప్పటి సత్యసాయిజిల్లాలో ఆనాటి సీఎంగా ఎన్టీఆర్ హంద్రినీవాకు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ శంకుస్థాపన చేస్తే, చంద్రబాబు దానిని పూర్తి చేశానని నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు.

**సీఎంగా చంద్రబాబు 9 ఏళ్ళలో హంద్రీనీవా కోసం చేసిన ఖర్చు ఎంత.?**

1996 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఉరవకొండలో హంద్రీనీవాకు చంద్రబాబు శంకుస్థాపన చేసే ప్రయత్నం చేశారు. 1999లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆత్మకూరు సమీపం లోని ఒడ్డుపల్లి వద్ద మరో శంకుస్థాపన రాయి వేశారు. 40 టీఎంసీల సాగునీటి ప్రాజెక్ట్ గా ప్రారంభమైన హంద్రీనీవా ప్రతిపాదనలు ఒడ్డుపల్లి వద్దకు వచ్చేలోగా దానిని అయిదు టీఎంసీల తాగునీటి ప్రాజెక్ట్‌గా మార్చేశారు. అనంతపురం జిల్లా వారికి వ్యవసాయం చేతకాదని సాగునీటి ప్రాజెక్ట్‌ను, తాగునీటి ప్రాజెక్ట్‌గా మార్చేసిన ఘనుడు చంద్రబాబు. చంద్రబాబు 1995-2004 వరకు చంద్రబాబే సీఎంగా ఉన్నారు. ఈ సమయంలో హంద్రీనీవా కోసం ఆయన చేసిన ఖర్చు రూ.13.75 కోట్లు మాత్రమే. శ్రీశైలంలో 834 అడుగుల స్థాయి నుంచి నీటిని తీసుకోవచ్చని స్వర్గీయ వైయస్ఆర్ ఆలోచించి హంద్రీనీవాను సాగునీటి ప్రాజెక్ట్ గా మార్చి 3850 క్యూసెక్కుల నీటిని తెచ్చుకునేలా ప్రణాళికలను మార్పు చేశారు. మొత్తం ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు, ముప్పై లక్షల మందికి తాగునీటిని అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రూ.7000 కోట్ల వరకు ఖర్చు చేసి తొలి దశను పూర్తి చేశారు. 2012లో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జీడిపల్లికి నీటిని తీసుకువచ్చాం. శ్రీశైలంలో 843 అడుగులకు తగ్గితే ముచ్చుమర్రి వద్ద 790 అడుగులకు తగ్గినా కూడా హంద్రీనీవా కాలువలకు ఎత్తిపోతల ద్వారా నీటిని అందించాలనే ప్రణాళికను కూడా వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారే చేశారు.

**హంద్రీనీవా మట్టిపనుల్లో ఎంత మింగారు చెప్పాలి**

హంద్రీనీవా ప్రాజెక్ట్ చంద్రబాబుకు ఏటీఎంలా మారింది. రాష్ట్ర విభజన తరువాత సీఎంగా చంద్రబాబు రెట్టింపు రేట్లకు టెండర్లు కూడా లేకుండా తనకు అనుకూలమైన కాంట్రాక్టర్‌లకు హంద్రీనీవా పనులను కట్టబెట్టారు. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ నిబంధనలతో సంబంధం లేకుండా ధరల సర్దుబాటు కోసం జీఓ 22, పనుల పరిమాణం ఆధారంగా బిల్లులు ఇచ్చేందుకు జీఓ 63 లను జారీ చేసింది చంద్రబాబే. మా హయాంలో పూర్తి చేసిన హంద్రీనీవా పనులను చంద్రబాబు సీఎంగా ముందుకు తీసుకువెళ్ళడంలో విఫలమయ్యారు. సిగ్గు లేకుండా 2014-19 మధ్య పనులను పరుగులు పెట్టించామంటూ చంద్రబాబు చెప్పుకోవడం దారుణం. ఈ ప్రాజెక్ట్‌ను అడ్డం పెట్టకుని ఎలా అవినీతికి పాల్పడ్డారో కాగ్ రిపోర్ట్‌ల్లోనే తేటతెల్లం అయ్యింది. చంద్రబాబు హయాంలోనే 1.22 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని హంద్రీనీవా నుంచి తరలించారు. ఈ మట్టి ఎక్కడకు వెళ్ళిందో చెప్పాలి. ఇందుకోసం రూ.695 కోట్లు ఖర్చు చేశారు. 6 లక్షల టిప్పర్లను తోలారు. దీనిలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది.

# యూ జి డి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెలగపూడి

**ధారపాలెం లో రెండు కోట్ల 79 లక్షల జీవీఎంసీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 19:**
జీవీఎంసీ 13 వ వార్డు దారపాలెంలో అల్లూరి సీతారామరాజు వ్యాలీ బంగారు తల్లి నగర్, సింహాద్రి లేఔట్లలో 2 కోట్ల79 లక్షల జీవీఎంసీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు. వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ.శనివారం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారపాలెంలోని రోడ్లు కాలువలు నిర్మాణాలు కూడా త్వరలో పూర్తి చేస్తామని, ప్రతి లేఅవుట్లలో కాలువలు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఆధునిక పనులు చేపడుతున్నామని, విశాలమైన రోడ్డుతో పాటు బిఆర్టిఎస్ రోడ్ల విస్తరన చేపట్టే ఇసుక అధికారులతో సర్వే చేయడం జరుగుతుందని. చేపట్టిన అభివృద్ధి పనులు బ్రతుకుతున్న పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధం చేసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏ.ఈ సురేష్ వార్డ్ అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు,తురకపూడి బాలస్వామి.స్థానిక అసోసియేషన్ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



